## శోభాయాత్రలో పాల్గొనాలి

మహబూబాబాద్, డిసెంబర్ 30 : మహబూబాబాద్‌లో ఆదివారం జరిగే శోభాయాత్రను విజయవంతం చేయాలని మానుకోట శ్రీరామ జన్మభూమి దీర్ఘక్షేత్ర కమిటీ సభ్యులు పట్టణ ప్రజలను కోరారు. అయోధ్య రామచంద్రమూర్తి దేవాలయ ప్రాణ ప్రతిష్ఠ స్పర్శ అక్షింతల యాత్ర మహబూబాబాద్‌కు చేరుకోనున్నదని, శోభాయాత్రలో ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ మధు, పింగిలి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు.

## సేవాభావం అలవర్చుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30 : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా భద్రీ నారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న కే సుజాత అనే ఉపాధ్యాయురాలు తన సొంత ఖర్చులతో ఇంగ్లిష్ హ్యాండ్‌రైటింగ్ బుక్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సౌభాగ్య, నాగరాణి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## బేస్ బాల్ పోటీలకు రాజోలు విద్యార్థి

కురవి, డిసెంబర్ 30 : జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ బేస్‌బాల్ పోటీలకు అండర్-17 విభాగంలో రాజోలు విద్యార్థి వాంకుడోత్ వినయ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం అల్ల రవికుమార్ తెలిపారు. తొర్రూరులో ఎన్‌వైఆర్‌ఆర్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో జాతీయస్థాయికి ఎంపిక చేశారన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 5 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో జరుగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## డీజే సౌండ్స్ పెట్టొద్దు..

గార్ల, డిసెంబర్ 30: న్యూ ఇయర్ వేడుకల్లో డీజే సౌండ్స్ పెట్టొదని ఎస్సై జీనత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 31 రాత్రి 12 గంటల తర్వాత ఎవరూ రోడ్లపై తిరగొద్దన్నారు. నిబంధనలు పాటించకపోతే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామన్నారు.

## ప్రతి ఒక్కరి దరఖాస్తును స్వీకరిస్తాం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30 : ప్రతి ఒక్కరి దరఖాస్తును స్వీకరిస్తామని కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం మండలంలోని అయోధ్య గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజలు సమన్వయం పాటించాలని, ఎలాంటి ఆందోళనకు గురి కావాదన్నారు. ప్రతి కాలంను జాగ్రత్తగా చదివి తప్పులు లేకుండా నింపాలని సూచించారు. జడ్పీ సీఈవో రమాదేవి, ఆర్డీవో అలివేలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మహబూబాబాద్: 15వ వార్డులో ప్రభుత్వం అమలు చేసే అభయ హస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ శశాంక



గార్ల: శేరిపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



దంతాలపల్లి : రేపోణి గ్రామంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

# ఆరు గ్యారెంటీలకు 49,322 దరఖాస్తులు

- ప్రజా పాలనకు మూడోరోజు వెల్లువలా అప్లికేషన్లు
- కేంద్రాల వద్ద బారులు, అక్కడక్కడా కనీస సౌకర్యాలు కరువు
- ప్రజా పాలనతో పేదలకు న్యాయం
- ఎమ్మెల్యే మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్: ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్ రూరల్/ కేసముద్రం, డిసెంబర్ 30 : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రజాపాలన కార్యక్రమంతో పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా శనివారం ఆయన మండలంలోని ముడుపుగల్ గ్రామం, కేసముద్రం మండలంలోని మహిమూద్ పట్నం, బోడమంచ్యతండా, మర్రి తండా, అన్నారం, పెద్దమోరితండా, రంగాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలు జరిగినప్పుడు అందుబాటులో లేని వారు జనవరి 6వరకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు అందించవచ్చని, ఎవరూ ఇబ్బంది పడొద్దన్నారు. సమస్యలుంటే మండల, జిల్లాస్థాయి అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. మహబూబాబాద్‌లో సర్పంచ్ యాస రమావెంకటరెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి, నియోజకవర్గ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఆర్డీవో అలివేలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సెక్రటరీ హనుమంతు, కేసముద్రంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, వైస్‌ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా పార్వతి, సర్పంచ్ కదిర స్రవంతి, రాములు, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, కదిర రాధిక, హరిరామ్, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**గడపగడపకూ సంక్షేమం అందిస్తాం : ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య**

గార్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందిస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఆయన మండలంలోని శేరిపురం, పోచారం గ్రామాల్లో గ్రామ సభలకు హాజరై మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఆరు గ్యారెంటీలకు ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ స్వాతి బిందు, డీఎస్పీ సత్య నారాయణ, సీఐ బాబూరావు, ఎంపీటీసీలు సుగుణాదేవి, బట్టు నాగరాజు, సర్పంచ్‌లు సక్రు, మోతీలాల్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**ప్రజలకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలి : ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్**

దంతాలపల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అధికారులకు సూచించారు. మండలంలోని గున్నేపల్లి, రేపోణి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు బయట కొనుగోలు చేయొద్దన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీవో అఫ్సర్‌పాషా, ఆర్‌ఐ నజీరుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టూనాయక్, సాధు లింగారెడ్డి, గురుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి**

తొర్రూరు: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని హరిపిరాల, సోమారపుకుంట, గోపాలగిరి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో రమాదేవి, తహసీల్దార్ వినోద్‌కుమార్‌తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు వరం అభయహస్తం పథకాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే అంకూస్, సర్పంచ్ రావుల మమతారెడ్డి, బానోత్ యాకమ్మ, శ్రీనివాసరావు, చెర్లపాలెం ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శులు దేవయ్య, రాజు, ఐకేపీ సీసీ వెంకటయ్య, స్థానికులు కొండ వెంకన్న, రాజ్‌కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: డోర్నకల్ మండలంలోని కస్నాతండా, బూర్గుపాడు, బంజర, తెల్లబండ తండా గ్రామాల్లో మూడో రోజు శనివారం అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎంపీడీవో చలపతి రావు, తహసీల్దార్ నాగభవాని పాల్గొన్నారు.

**నెల్లికుదురులో..**

నెల్లికుదురు, డిసెంబర్ 30: నెల్లికుదురు మండలంలోని హనుమాన్‌నగర్, నల్లగుట్టతండా, వావిలాల, దుర్గాభవాని గ్రామాల్లో శనివారం ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ రాజు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట: నర్సింహులపేట మండలంలో గోపతండా, ఫకీర్‌తండా, రామన్నగూడెం, గోల్‌బొడ్కతండా గ్రామాల్లో శనివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మి, శంకర్, నర్సయ్య, సరోజ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గోపతండాలో ఎంపీపీ సుశీల దరఖాస్తులు తీసుకున్నారు.

**మరిపెడలో..**

మరిపెడ : మరిపెడ మున్సిపల్ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**పెద్దవంగరలో..**

పెద్దవంగర :ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌కుమార్ అన్నారు. మండలంలోని గంట్లకుంట, బొమ్మకల్లులో ఉదయం ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, కాన్వాయిగూడెం, రామచంద్రుతండాల్లో ప్రజాప్రతినిధులు గ్రామసభలను ప్రారంభించారు.

**చిన్నగూడూరులో..**

చిన్నగూడూరు : మండలంలోని విస్సంపల్లి, తుమ్మలచెరువుతండా పరిధిలోని గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరించారు.

## 'అభయ హస్తం'ను విజయవంతం చేయాలి : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, డిసెంబరు 30 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల అభయ హస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తును స్వీకరించాలన్నారు. శనివారం ఆయన 15వ వార్డులో అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల అభయ హస్తం కార్యక్రమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల వద్దకే పాలకులు వచ్చి సేవ చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, డీఆర్డీవో సన్యాసయ్య, మున్సిపల్ డీఈ ఉపేందర్, ప్రజా పాలన కార్యక్రమ ఇన్‌చార్జి అధికారులు ఎన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డికి ప్రముఖుల నివాళి



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మరిపెడ, డిసెంబర్ 30 : అనారోగ్యంతో మృతిచెందిన మరిపెడ మాజీ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి అంత్యక్రియలు ఆయన స్వగ్రామం తాళ్ల ఊకల్‌లో శనివారం జరిగాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు హాజరై రాంరెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బిందు, నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

# చిన్నారులే దేశ ప్రగతికి సోపానం

జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

మహబూబాబాద్, డిసెంబర్ 30: చిన్నారులే దేశానికి ప్రగతి సోపానాలని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. శనివారం ఆయన మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆపరేషన్ స్మైలీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను ఏటా రెండుసార్లు నిర్వహిస్తున్నదన్నారు. ఈ ఏడాది ఆపరేషన్ స్మైలీ ద్వారా 40 మంది, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 31 మంది బాలకార్మికులకు విముక్తి కలిగించామన్నారు. ఇందులో 10 మంది అమ్మాయిలున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ మోహన్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ సుంకరనేని నాగవాణి, సభ్యుడు డేవిడ్, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ చెన్నయ్య, అధికారులు

## రాజీమార్గమే శ్రేయస్కరం

జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్



భార్యభర్తలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్జి చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30 : కోర్టు కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మొదటగా భార్యభర్తల గొడవ కేసును రాజీ చేశారు.అన్నదమ్ముల భూతగాదా, భర్త మెయింటెనెన్స్ కేసులో రాజీపడిన కక్షిదారులకు జిల్లా జడ్జి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న కేసుల్లో మానవ సంబంధాలను దృష్టిలో పెట్టుకోవాలని, పగలు ప్రతీకారాలకు వెళ్లొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి అక్షింతలతో శోభాయాత్ర

డోర్నకల్, డిసెంబర్ 30 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలతో శనివారం భక్తులు డోర్నకల్‌లో శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయం నుంచి పాత డోర్నకల్ మీదగా రైల్వేస్టేషన్, మెయిన్ రోడ్డు నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు అక్షింతల కలశం చెంబుతో పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వైవీ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు హిందూభారతి, సునీల్ పాట్ని, లక్ష్మీనారాయణ, భూక్యా యువరాజు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, సుమీర్‌చంద్ జైన్, నగేశ్ పాల్గొన్నారు.

**మరిపెడలో..**

మరిపెడ : శ్రీరామ జన్మభూమిలో భవ్యరామ మందిరం ప్రారంభాన్ని పురస్కరించుకుని శ్రీరామ తీర్థ ట్రస్ట్ తలపెట్టిన ఇంటింటికీ రాములోరి అక్షింతల కార్యక్రమం శనివారం మున్సిపల్ కేంద్రంలోని సీతారామంజనేయ ఆలయంలో ఘనంగా జరిగింది. పట్టణంలో జై శ్రీరాం నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ నిర్వాహకులు గంట్ల రంగారెడ్డి, శ్రీనివాస్, రాంబాబు, కాంతరావు, సత్యనారాయణ, బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

చిన్నగూడూరు, డిసెంబర్ 30: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం సన్మానించారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు విజయరాజ్, బయో సైన్స్ ఉపాధ్యాయుడు సత్యం, మ్యాథ్స్ ఉపాధ్యాయుడు సురేశ్‌కు వీడ్కోలు పలికారు. హెచ్‌ఎం రవికుమార్ ఉపాధ్యాయులు రహమాన్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, సతీశ్, రేణుకాదేవి, రఘుపతి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి : సీఐ



నృత్య చేస్తున్న విద్యార్థినులు

తొర్రూరు, డిసెంబర్ 30: విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని సీఐ సత్యనారాయణ సూచించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ నెలకుర్తి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్చరల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు తాము చదివిన పాఠశాల, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు దూలం శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు

నెల్లికుదురు, డిసెంబర్ 30: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కేకులు కట్ చేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

**ఎంపీయూపీఎస్ పాఠశాలలో..**

డోర్నకల్: వెన్నారం ఎంపీయూపీఎస్ పాఠశాలలో శనివారం న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సురేశ్ కేక్ కట్ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణప్రసాద్, రాములు, వెంకటేశ్వర్లు, వేణు, కవిత, ఆదిలక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్

నర్సింహులపేట, డిసెంబర్ 30: 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసిన ఘటన కొమ్ములవంచలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సోమయ్య అదే గ్రామంలో గదిని అద్దెకు తీసుకొని పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేశారనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు. బియ్యాన్ని సీజ్ చేసి సోమయ్యపై కేసు నమోదు చేశారు.



పట్టుకున్న బియ్యాన్ని చూపుతున్న ఎస్సై సతీశ్

## నేడు నీటి సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్, డిసెంబర్ 30 : మహబూబాబాద్ మున్సిపాలిటీలోని పలు వార్డులు, కాలనీల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఆదివారం అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ కటంగూరి ప్రసన్నారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బేతోలు వద్ద భగీరథ గ్రిడ్ మెయిన్ పైపులైన్ డ్యామేజీ కావడంతో నీటి సరఫరా నిలిచిపోనున్నదని, ప్రజలు గమనించాలని ఆమె పేర్కొన్నారు.

## సన్న బియ్యం అందించాలి

కేసముద్రం, డిసెంబర్ 30 : పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించాలని ఎంసీపీఐయూ జిల్లా ఇన్‌చార్జి గోను కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు దొడ్డు బియ్యం తినడానికి ఇబ్బంది పడుతున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వచ్చే నెల నుంచి సన్న బియ్యం అందించాలని కోరారు. అనుమాల రమేశ్, కంచ వెంకన్న, జాటోత్ బిచ్చానాయక్, మాధవచారి పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి దాట్ల విద్యార్థి

దంతాలపల్లి : మండలంలోని దాట్ల జడ్పీఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ఎం తిరుమలేశ్ ఈ నెల 22న తొర్రూరులో జరిగిన రాష్ట్ర స్థాయి 'సెపక్ తక్రా' పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించి, జనవరి 3 నుంచి బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం సంజయ్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థిని సర్పంచ్ కొమ్మినేని రవీందర్ అభినందించి, రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, విజయ్‌కుమార్, స్వప్న, మంజుశ్రీ, రక్షిత పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నెల్లికుదురు, డిసెంబర్ 30 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు. పాఠశాలకు తమ వంతుగా ప్రింటర్, స్కానర్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం జీవన్ కుమార్, పూర్వ విద్యార్థులు పెరుమాండ్ల యాదగిరి, భాస్కర్, వెంకన్న, కృష్ణ, యాకూబ్, లోకేశ్, మధుకర్, శంకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మిరప పంటను పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ

## బూడిద తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

నర్సింహులపేట, డిసెంబర్ 30 : చలి ఉండడంతో మిర్చిలో బూడిద తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, దీని నివారణ సస్యరక్షణ చర్యలు పాటించాలని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో మిరుప పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. మిరులో బూడిద తెగులు నివారణకు మైక్లోబుతానిల్ (ఇండెక్స్)10శాతం డబ్ల్యూపీ 250గ్రాములు ఎకరాకు, మల్టీకే అరకేజీ ఎకరానికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

## పాస్టర్ల నూతన కమిటీ



జాన్సన్ అబ్రహం

డోర్నకల్, డిసెంబర్ 30 : డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ల నూతన కమిటీని శనివారం పాస్టర్ రామాచారి పరలోకపు క్రీస్తు కృపా మందిరం ఆవరణలో ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా జెల్లా జాన్సన్ అబ్రహం, వైస్ ప్రెసిడెంట్‌గా రవి సాగర్, సెక్రటరీగా విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా డేవిడ్, ట్రెజరర్‌గా మల్సూర్‌నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కృపావరం, మోషే, గౌరవ సలహాదారులుగా భాస్కర్, రామాచారి, ప్రభాకర్, దేవరాజు, వుప్పల, జాషువాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రెసిడెంట్ పాస్టర్ జాన్సన్ అబ్రహం మాట్లాడుతూ.. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవంగర : పీఆర్‌టీయూ టీఎస్ టేబుల్ క్యాలెండర్-2024ను మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) భవన ఆవరణలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకుడు భూసాని సోమయ్య, సంకెపల్లి ప్రభాకర్‌రెడ్డి పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, పీఆర్‌టీయూ సంఘం నాయకులు నరేందర్‌రెడ్డి, అంజయ్య, యాకూబ్‌పాషా, వెంకన్న, రాజేశ్, శ్రీధర్, హైమా, సువర్ణ, ప్రదీప్, కవిరాజు, రవికుమార్,కరుణ, కవిరాజు, సురేశ్ పాల్గొన్నారు.

## 3న గుర్తూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు భూమిపూజ

సీఎం రేవత్‌రెడ్డికి ఆహ్వానం

తొర్రూరు, డిసెంబర్ 30 : తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఈ నెల 3న భూమిపూజ చేయనున్నారు. ఈ మేరకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఫ్లెక్సీలు ధ్వంసం

ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్ విభాగం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ఇటీవల బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఖాళీ చేశారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మురళీనాయక్ జనవరి ఒకటిన క్యాంపు కార్యాలయంలోకి వెళ్లేందుకు మొత్తం పెయింట్ వేయించారు. దీంతో రెండు రోజులుగా క్యాంప్ ఆఫీస్ చుట్టూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా, శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు. ఫ్లెక్సీల్లో ఫొటోలు లేని కాంగ్రెస్ కార్యకర్తలు ఈ పని చేశారా, లేక ఇతర పార్టీల నాయకులు ధ్వంసం చేశారా..? అనే కోణంలో ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీస్తున్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**తలనొప్పి వేదిస్తుందా..**
★నిరంతరం తలనొప్పి, వాంతికి వచ్చినట్లుగా ఉండటం, అల్లరి భరించలేక పోవడం, చికాకుగా ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియోఫిజిషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-00

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

**WANTED**
jobs Apply Now!
★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

**HOUSE FOR SALE**
★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

**TO-LET**
★#1-7-1589, శ్రీనివాస నగర్, HNK, కాళోజీకళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 2BHK 1st Floor, Rs. 7500/- అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655.
NTW-00

**OWN BUSINESS OFFER**
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంఛైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565